


"అప్పట్ని రేపుకాక ఎల్లుండి పండగైతే నువ్వింకా పిండివంటల కార్యక్రమం మొదలెట్టలేదే ? ప్రతి ఏడాదీ ఈ పాటికి హడావుడిగా వుండేదానివి — వారం రోజుల ముందు నుంచీ ప్రారంభించి, ఐదారు రకాల స్వీట్లూ, మూడు నాలుగు రకాల హాట్లూ చేసేదానివి ? ఏడెనిమిది ఇళ్లవాళ్లకి పంచి పెట్టేదానివి ?"

"ఆ ... పిండివంటలు చేసినట్లేవుంది మీరు తెచ్చిపడేసే సంపాదనకి ! ధరలుచూస్తే మండిపోతున్నాయి ఏదో ఆ షాపువాడు అరువు యిస్తున్నాడు కాబట్టి పస్తులుండకుండా నెట్టుకొస్తున్నాం. ప్రతినెలా పద్దు పుస్తకంలో ధరలు చూస్తుంటే గుండె జేజారెత్తుతోంది. మీరేమో ఆ జీతం రాళ్లు తీసుకొచ్చి నామొహానపారేసి 'నీఇష్టంవచ్చినట్లు చేసుకో' అని నిశ్చింతగా కూర్చుంటారు ధరల సంగతి చెప్పవచ్చినప్పుడల్లా 'ఆఫీసు పనితోనే ఛస్తుంటే ఆ ఎకౌంట్లు నాకు దేనికే చెబుతావు' అని విసుక్కుంటారు. సెనగపప్పు కిలో తొమ్మిది రూపాయలు అమ్ముతోంది. నాబొంద — పిండివంటలేం చెయ్యను ఇంక ?"

"చెయ్యమన్నా చెయ్యమన్నానుటే ? ఇంకా మొదలెట్టలేదేమిటని అడిగాను అంతే మిగతా వాళ్ళతో పోల్చిచూసుకుంటే మనం ఇంకా చాలా అదృష్టవంతులం తెలుసా ? పిల్లా జెల్లా లేరు. కొత్తబట్టలేకపోయినా, పిండి వంటలు లేకపోయినా కూడా పండగ వెళ్ళ మారి పోతుంది. మా ఆఫీసులో పిల్లలు గల వాళ్లంతా ఒకటేగోల ధరలు మండిపోతున్నాయంటూ. పిల్లలు గల వాళ్లకి మరి ఆ ఖర్చులన్నీ తప్పవుకదా ? ఇంతకీ ఈసారి పిండి వంటల పంపిణీ కార్యక్రమం లేదన్నమాట. శుభం లేనిపోని దండగ ఖర్చు"

"దండగ ఖర్చని తేలిగ్గా చెప్పేశారు దండగఖర్చు అయితే మాత్రం తప్పుతుందా? ఏదో లాంఛనం కోసం కొద్దిలో కొద్ది అయినా చెయ్యక తప్పదు. ఏడెనిమిదేళ్లనుంచి పంచిపెడుతూ ఇవాళ మానేస్తే ఏం బావుంటుంది? నలుగురిలోనూ చెలితి పడిపోమూ ? పక్కవాళ్లు తెచ్చి యిస్తే మళ్లీ మనం తీసుకెళ్లి ఇవ్వకపోతే తల కొట్టేసినట్లుండదు టండీ పక్క వీధిలో వాళ్లకి ఇవ్వకపోయినా, కనీసం పక్కవాటాల్లో వున్న సుశీలకీ, రాజ్యలక్ష్మికీ అయినా ఇవ్వకపోతే బావుండదు. ఏదో తెలుగువాళ్లం. ఈ బెంగుళూరులో మూడు తెలుగు కుటుంబాలు ఒక్క ఇంట్లో ఉండడమే అపురూపం. మనతో మనమైనా ఇచ్చిపుచ్చుకోకపోతే ఏం బావుంటుంది? ఏమిటో. ఆలోచిస్తున్నకొద్దీ మతిపోతోంది ఆ పక్కవీధిలో మాపీవాళ్లు తెచ్చి యిస్తే మళ్లీవాళ్లకి ఇవ్వకపోతే బావుండదు. ఏం మర్యాదలో ఏమిటో! అసలు ఇటువంటివి పెట్టుకోనే కూడదు ఒకసారి మొదలుపెడితే తరువాత మానుకోవడం కష్టం"

"ఈ సమస్య నీకు ఒక్కదానికే కాదు లెద్దూ పిల్లలులేని దానివి నువ్వే ఇంతచేటు ముందూవెనకా ఆలోచిస్తుంటే వాళ్లమాత్రం ఆలోచించకుండా వుంటారా ? బ్రతకడమే కష్టంగా వుంటే ఇంక మర్యాదలు కూడానా ? ఈ సంవత్సరం వాళ్లెవ్వరూ తెచ్చిఇవ్వరు చూడు"

"సరేలెమ్దురూ మీకేం-అలాగే అంటారు"

"సరే నీ ఇష్టం బడ్జెట్ ఎడ్జస్టు చెయ్యాల్సినదానివి నువ్వు",

"ఇష్ ..నెమ్మదిగా మాట్లాడండి పక్కవాళ్లు వినగలరు ఇంట్లో పిండివంటలు ప్రారంభిస్తే తడిసి మోపెడవుతుంది పైగా మరీ అంత కొద్దిగాచెయ్యడం నాకు చేత కానూ కాదు అందుకే ఏం చేద్దామా అని రాత్రంతా ఆలోచించాను. నిన్న రస్సెల్ మార్కెట్ వేపు వెళ్లినప్పుడు కనుక్కున్నాను అప్సరా స్వీట్ హోం వుంది చూడండి. అందులో స్వీటు

కిలో పదిరూపాయలుట విడిగా కొంటే ఒక్కొక్క ముక్క పావలా రకానికి ఒకముక్క చొప్పున ఐదుముక్కలు తీసుకురండి బూందీ, కారప్పూసా చెరో పావలా పెట్టి తీసుకురండి సుశీలకీ, రాజ్యలక్ష్మికీ మాత్రంఇస్తాను అంతా కలిపి రెండు రూపాయలలో పని తెమిలి పోతుంది ''

''అదేమిటి, రకానికి ఒక్కటితెస్తే ఏం సరిపోతుంది? మూడేసి తేవద్దూ? మనకీ, వాళ్లిద్దరికీ కావద్దూ?''

''ఇష్. బిగ్గరగా మాట్లాడవద్దన్నానా? మనకి అంత ఖరీదైనవి దేనికిలెద్దూరూ. ఏదో శాస్త్రానికి కాస్త పాయసం చేసి పడేస్తాను''

''అయితే మట్టుకు రెండేసి తీసుకు రావద్దూ?''

''ఆ వివరాలన్నీ మీకు దేనికి? నేనేదో చేస్తానుగా నేను చెప్పినట్టు పాయంత్రం ఆఫీసునుంచి వచ్చేటప్పుడు అలా వెళ్లి అవి పట్టుకురండి''

''ఏది యమబ్రహ్మ. మొత్తానికి ఏదో పెద్దప్లానే వేశావు అప్పుగానీ. మన పక్కవాటాల్లోంచి కూడా పిండివంటల వాసన రావడంలేదే? వాళ్ళుకూడా ఇలాగే పొదుపు పథకాలు వేస్తున్నారేమిటి?''

''ఎవరి తిప్పలువాళ్లు పడతారు. మనకి దేనికి? మీకెప్పుడూ బుద్ధి పక్క ఇళ్లల్లోంచి వచ్చే వాసనలమీదే వుంటుంది.''

గోడలకి చెవులుంటాయనే అనుమానంతో వరలక్ష్మి వెంకట్రావులు ఎంత నెమ్మదిగా మాట్లాడుకున్నప్పటికీ, వాళ్ల సంభాషణలో కీలకమైన భాగం అప్పటికే పక్కవాటాలోని సుశీల చెవిని పడింది—పడక తప్పదు. ఎందుకంటే వరలక్ష్మి వంటింటికీ, సుశీల వంటింటికీ మధ్య ప్లైవుడ్ పార్టిషన్ మాత్రమే అడ్డంవుంది. అదీగాక సుశీలవి అసలే పాము చెవులు. ఆ చెవుల్లో ఒకదాన్ని ఎప్పుడూ ప్లైవుడ్ పార్టిషన్‌కి అంటించి వుంచుతుంది. అది ఆమెకి చాలా అవసరం. అందులో దుర్బుద్ధి, కుట్ర ఏమీలేదు. ఎందుకంటే సుశీల ఎప్పుడూ ఇటు పక్కనున్న వరలక్ష్మితోనూ, అటు పక్కనున్న రాజ్యలక్ష్మితోనూ పంతులు వేసుకుంటూ వుంటుంది. పంతులు వేసుకోక తప్పదు ఎందుకంటే వాళ్లిద్దరూ కూడా తనతో అలాగే పంతులు వేసుకుంటారు. ముగ్గురూ కొంచెం ఇంచుమించు ఒకే వయస్సువాళ్లు. ముగ్గురూ తెలుగు వాళ్ళు ముగ్గురి ఆర్థిక స్తోమతు దాదాపు ఒకటే సుశీలకి, రాజ్యలక్ష్మికి మాత్రం చెరో చంటిపిల్లాడూ వున్నారు అందుకని ముగ్గురూ ఒకరితో ఒకరు పంతులు వేసుకుంటూరు స్టైల్సులోగానీ, మర్యాదల్లోగానీ, ఇంట్లో వస్తుసామగ్రి విషయంలోగానీ, సినిమాలు చూడడంలోగానీ మిగిలిన ఇద్దరిలో ఎవరైనా తనని మించి పోతున్నారేమోనని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా కనిపెడుతూ వుంటారు. అవతలి వాళ్లముందు మనం తేలిపోకూడదనేదే వాళ్ల తాపత్రయం. పండక్కి ఒక అమ్మాయి కొత్తచీర కనుక్కొంటే, మిగిలిన ఇద్దరూ కూడా అప్పుచేసి అయినా కొత్త చీరలు కొనుక్కోవలసిందే. పిండివంటల విషయంలో

# శిష్యుని లక్షణం



బులుసు వెంకటరమణయ్య – ధర్మపథం

శిష్యుడు గురువును దైవసమానంగా చూడాలని మన ప్రాచీనులు నియమించారు. దానిని అనుసరించే గురువునకు నమస్కారం చేసేటప్పుడు చదివే ఈ శ్లోకం ప్రసిద్ధం అయింది.

'గురు ర్బ్రహ్మ గురు ర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః,
గురుః సాక్షాత్ పరం బ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః'

గురువే బ్రహ్మదేవుడు; గురువే విష్ణువు; గురువే మహేశ్వరుడు. అంటే త్రిమూర్తి స్వరూపుడు గురువే అంతే కాదు. పరబ్రహ్మ స్వరూపుడు — అగుచూ తీతుడు గురువే అట్టి గురువున కిదె నమస్కారము — అని దీని భావం.

గురువును ఈ రీతిగా భావించే శిష్యుడు గురువు ఏది చెప్పినా, విస్సంకోచంగా ఆయన ఆనతిని నిర్వర్తించ వలసిందే. మనస్సులో నయినా ఎటువంటి సందేహానికీ అవకాశం ఉండకూడదు. అందలి మంచి, చెడ్డలను విమర్శించ కూడదు.

'శుభం వా శుభ మన్యద్వా
యదుక్తం గురుణా భువి,
అవిచారేణ కర్తవ్యం
శిష్యైః సంతోష సంయుతైః'

గురువు శుభమైన దానిని చెప్పినా, అశుభమైన దానిని చెప్పినా — లేక శుభమైన దానిని దేనిని చెప్పినా సరే, అందులోని మంచి చెడ్డలను పరిశీలించకుండా, ఎంతో సంతోషంతో ఉండి, ఆయన చెప్పిన దానిని తప్పకుండా చెయ్యాలి. అలా చేసేవాడే అసలు శిష్యుడు.

గురువు ఆజ్ఞాపించినది ధర్మ యుక్తమయినా, కాకపోయినా— ఆ విచారం శిష్యునికి అవసరం లేదు. అధర్మాచరణవల్ల వచ్చే పాపం అతనిని అంటదు. గుర్వాజ్ఞను తీర్చడమే అతని పరమ ధర్మం.

పాపకార్యాలు — గుర్వాజ్ఞ ననుసరించి చేస్తే, ఆ పాపాల ఫలాన్ని అతడు ఎలా అనుభవించకుండా తప్పించుకోగలడు?—అనిఅంటే— దానికి భగవానుడే ఇలా సమాధానం ఇస్తున్నాడు.

'సర్వ ధర్మాన్ పరిత్యజ్య
మా మేకం శరణం వ్రజ,
అహం త్వా సర్వ పాపేభ్యో
మోక్ష యిష్యామి మా శుచః'

ధర్మ విచారాన్ని మాని నన్నే శరణు పొందుము నీ కృత్యంవల్ల ఎన్ని పాపాలు సంభవించినా సరే, వాటినుండి నిన్ను తప్పించే భారం నాది నీవు ఎంత మాత్రం విచారించవద్దు— అని ఈ శ్లోకం — గీతా వాక్యం చెప్పుతుంది.

కూడా అంతే. పక్కవాళ్లిద్దరూ ఏమీ చెయ్యకపోతే మనమూ ఏమీ చేయనక్కర్లేదు. వాళ్లు చేస్తేమాత్రం మనం చెయ్యక తప్పదు— అదీ వాళ్ల పాలసీ.

"ఏం పిండివంట చేస్తున్నావు వర్లక్ష్మి" అని పార్టిషన్ అవతలనుంచి అడుగుతుంది సుశీల.


## కా వ లె ను

మా రంగు చిత్రములకు సరిక్రొత్త నటీనటులు కావలెను

ప్రఖ్యాతిగల ఒక ఫిలిం నిర్మాణ సంస్థకు వారి చిత్రమునందు నటించుటకుగాను నాయకుడు, నాయిక, విలన్, కామెడియన్, కారెక్టర్ మరియు జూనియర్ నటవర్గము వివిధ ఇతర పాత్రలకు తగినవారు కావలెను. పోస్టేజి 25 పైసల పోస్టేజి, స్టాంపుతో ఉచిత వివరములకు వ్రాయండి

**Bombay Film Productions**
**Shah Abul kher, DELHI-6.**


## మధ్యతరగతి మర్యాదలు

"ఏమిటో...వంట్లో ఓపికలేదు సుశీలా... ఏదో శాస్త్రానికి కాస్త పాయసం, వడలు చేసి పడేశాను" అంటుంది వరలక్ష్మి.

"నేనూ ఆట్టే ఏమీ చెయ్యదలచుకో లేదు వర్లక్ష్మి. బొబ్బట్లూ, పులిహోర చేశాను" అంటుంది సుశీల. నిజానికి అప్పటికి బొబ్బట్లు మాత్రమే చేసివుంటుంది ఆమె. వరలక్ష్మి రెండు చేసింది కనుక, తనూ రెండు చేసినట్లు చెబుతుంది. చెప్పిన తర్వాత పులిహోర చేయటం మొదలు పెడుతుంది. రాజ్యలక్ష్మి అప్పటికి అసలు పిండివంటలే చేసి వుండదు. వీళ్లిద్దరినీ సంప్రతించి, వీళ్లు ఏమిచేశారో కనుక్కొని, అప్పుడు మొదలు పెడుతుంది. "ఏమిటో ... పిల్లాడితో తెమల్లేదర్రా. నెమ్మదిగా మొదలు పెట్టి చెయ్యాలి" అనేది. వీళ్లు ఒక్కొక్కటే చేస్తే తనూ ఒక్కటే చేస్తుంది.వీళ్లు రెండేసిచేస్తే తనూ రెండు చేస్తుంది. తర్వాత భోజనాల వేళ ఒకరి పిండివంటలు ఒకళ్లకి ఇచ్చిపుచ్చుకుంటారు రుచి చూడమని. మూడు కుటుంబాలవాళ్లు మూడురోజుల్లు ఆరు పిండివంటలతో భోజనం చేస్తారు. దీపావళికిమాత్రం వారం రోజులు ముందుగా మొదలుపెట్టి ఐదారు స్వీట్లూ, రెండు మూడు హాట్లూ చేసి, పండగరోజు ఐదారు కుటుంబాలకి పంచి పెట్టుకునేవారు.

ఈ సంవత్సరం ధరలు విపరీతంగా పెరిగి పోవడంతో ముగ్గురు ఇల్లాళ్ళకూ ఏంచెయ్యడానికి పాలుపోవడంలేదు. పిండి వంటలు ఎవరు ముందు మొదలు పెడతారా అని ఒకళ్లతో ఒకళ్లు పంతు వేసుకుని ఎవరూ చెయ్యలేదు. పక్క ఇంట్లోంచి పిండి వంటల వాసన వచ్చినప్పుడు చూద్దాంలే అని ఎవరికి వారే మెదలకుండా వూరుకున్నారు. కాని, ఇలా పంతులు వేసుకుని మానేసినట్లు తనను గురించి మిగిలిన ఇద్దరూ ఏమనుకుంటారో నని ప్రతిఒక్కరూ అనుకుంటున్నారు. తను చెయ్యడంలేదు కనుక, మిగిలిన ఇద్దరూ కూడా చెయ్యకపోతే గొడవలేదు. కాని, వాళ్లు చెయ్యడం లేదుకదా అని తను ఆదమరచి వుంటే, రహస్యంగా బజారు నుంచి తెప్పించి, పండగనాటి పొద్దున తీసుకొచ్చియిస్తే తనకి తల కొట్టేసినట్లుంటుంది. పోనీ తనూ రహస్యంగాబజారు నుంచి తెప్పించి, వాళ్లనిఫూల్స్ చెయ్యొచ్చు కాని,తనకే డబ్బులు వదులుతాయి. వాళ్లిద్దరూ చక్కగా పైసా ఖర్చు లేకుండా తను ఇచ్చినవి తిని కూర్చుంటారు. తాము ఇవ్వలేకపోయినందుకు ఏదో తెలివిగా కల్పించి, సంజాయిషీ చెప్పుకుంటారు. అప్పుడు తనే ఫూల్ కావాలి. ఇలా ఎవరికివారే మిగిలిన ఇద్దరినీ అనుమానిస్తూ వుండడంతో అణ్వస్త్ర రాజ్యాలమధ్య పరస్పర అవిశ్వాసం వల్ల, భయంవల్ల ఏర్పడే ఉద్రిక్త పరిస్థితి వీళ్ళమధ్య ఏర్పడింది. ఈ ప్రతిష్టంభన తొలగిపోతే బావుండునని ముగ్గురూ అనుకుంటున్నారు కాని, ఎవరు చొరవ తీసుకోవాలో తెలియక, తెగించలేక మెదలకుండా వూరుకున్నారు.

చివరికి చిన్న వరలక్ష్మి సాహసించి చొరవ తీసుకుంది — ఈ ప్రతిష్టంభనను తొలగించి, పరస్పర విశ్వాస పూరితమైన ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడానికి.

"ఏమిటోనర్రా ... పండగొస్తోంటున్న


## విఖ్యాత జ్యోతి శాస్త్రవేత్తతో సంప్రదింపుడు !



స్వతంత్ర భరతావతరణము, పాకిస్తాన్ విభజన, బంగ్లాదేశ్ అవతరణము, గాంధి, జిన్నా, పటేల్, స్టాలిన్, లియాఖత్ అలీ ఖాన్— జాన్ కెన్నడీ, నెహ్రూ మున్నగువారి మరణోదంతములేవే గాక— భారత ప్రధాన మంత్రిణిగ శ్రీమతి ఇందిరాగాంధి, రాష్ట్రపతిగ శ్రీ గిరి ఎన్నికగుటయు, నేటి ఆహార ఆందోళనము మున్నగు సహస్ర సంఖ్యాక ఫలితములను ప్రవచింప గల్గుటయే గాక జాతీయాంతర్జాతీయ ప్రముఖ వార్తాపత్రికల ప్రశంసలను పొందినది కూడ ఈ మీ ఆంధ్రజ్యోతిశాస్త్రవేత్తయే !

★ రు 10–00 లకు మాత్రమే మీ జాతకము ! ఇందు జీవితములో జరుగబోవు కొన్ని ముఖ్య సంఘటనలు వివరింప బడును

★ రు. 30–00 లకు ద్వాదశ భావ ఫలములు ! ఇందు తను, ధన, భూ, గృహ, విద్యా, వాహన, సంతానములు, శత్రు, రోగ, ఋణములు, కళత్రము, ఆయుర్దాయము, వృత్తి, ఉద్యోగ వ్యాపార, లాటరీ, స్వదేశీ విదేశీ ప్రయాణములను గూర్చి సమగ్రముగా వివరింపబడును

★ రు. 300–00లకు సంపూర్ణ జాతకము! ఇందు పై పేర్కొనిన ద్వాదశ భావఫలములేగాక, దశాంతర్దశా ఫలితములను జీవిత పర్యంతము, సంపూర్ణముగా వివరించి వ్రాయబడును. గృహ తదితర, సంబంధమగు వాస్తు విషయములను గురించి సంప్రదించ వచ్చును.

పై వాటిలో మీకు నచ్చిన పద్ధతి జాతకమునకు ఎం. ఓ. తో మీ జాతకము(రాశి, అంశ చక్రములు, జననకాలదశాశేషము) పంపవలెను జనన కాల తేదీ వివరాలు మాత్రమే పంపినవారు రాశి, అంశ చక్రములు, దశాశేషములను తయారు చేయుటకు రు. 5 లు అదనముగా పంపించ వలయును. రెండు అరచేతిముద్రలుపంపిన వారుకూడా ఈ అదనపు ఛార్జీ భరించవలయును. రిజిష్టరు పోస్టులో తెప్పించు కొనదలచినవారు ఆ ఖర్చులను కూడా ఎం. ఓ. తో జత చేసి పంప వలయును. వి. పి. పద్ధతిలేదు. ప్రత్యుత్తరములు కోరు వారుతపాలా బిళ్లలు పంపవలయును. నచ్చిన అక్షర్లు క్రమ వరుసగా వ్రాసి పంపబడును.

**ప్రొఫెసర్ కె. ఎన్. స్వామి,**
లాయూకా ఎదుట : గాంధి నగరం,
విజయవాడ—3.

# మధ్యతరగతి మర్యాదలు

పోషించలేదు. ఏంవుంటుంది - ధరలు ఇలా మండిపోతోంటే ? మనలాంటి మధ్య తరగతి వాళ్లని బతకనిచ్చేట్టున్నారా ఈ దుకాణాల వాళ్ళు. దోచేస్తున్నారు నిలువునా? వేరుసెనగ నూనెకిలో తొమ్మిది రూపాయలులమ్ముతుంటే ఏం కొంటాం, ఏం తింటాం ? నూనె ధరకి జడిసి వేపుడు కూరలు ఎప్పుడో మానేశాం.


దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
లిమిటెడ్
మద్రాసు—17


ఇప్పుడు కూర పోపులో నెయ్యడాని కూడా చెయ్యి రావడంలేదు. ఆ అరవ మామిళ్లాగా ఏదో ఇంత సాంబారు, రసంపోసుకుని తినాలని పిస్తోంది? వాటికైతే అన్నంలోకి నెయ్యిలేక పోయినా ఫరవాలేదు.''

సుశీలకి కాస్త ధైర్యం వచ్చింది. వరలక్ష్మి కూడా తన స్థాయిలోనే వుందని తెలుసుకుని సంతృప్తి చెందింది.

''అయ్యోరాత! ఇంకా నెయ్యి సంగతి చెబుతున్నావా వర్లక్ష్మి. నెయ్యి వేసుకోవడం ఎప్పుడో మానేశాను, మా ఆయనకి మాత్రం ఏదో కాస్త అభికరించి నట్టుగా నేతిగరిటె విదుపుతున్నాను. ఏం చేస్తాం, కిలో 22 రూపాయలు అమ్ముతుంటే? ఒకప్పుడు నెయ్యి లేకుండా ముద్ద దిగేదికాదు ఇప్పుడు నెయ్యి వేసుకుంటే దానిధర జ్ఞాపకం వచ్చి ముద్ద దిగదు ఆ స్థితికి వచ్చింది చివరికి బతుకు ''

వరలక్ష్మినీ, సుశీలనీ చూసి ధైర్యం తెచ్చుకుని, ఇక రాజ్యలక్ష్మి విజృంభించింది.

''అవున్రా...ఈ ధరలు తగ్గి, మళ్లీ ఇదివరకటిలాగా తృప్తిగా ఎప్పుడు భోంచెయ్యగల్గుతామో గానీ...వానా అవస్థగానూ వుంది. మా ఆయనకి పొద్దునపూట ఏదో ఒక టిఫెన్ చెయ్యకుండా వుండేదాన్నికాదు ఇప్పుడు ఏ టిఫెన్ చెయ్యాలనుకున్నా ధైర్యం చాలడం లేదు మినపప్పు పోద్దామంటే మినప్పప్పు కిలో మూడుంబావలా పెసలు పట్టి చౌకబారుగా చూసేవాళ్లం ఇదివరకు ఇప్పుడు వాటిధర అన్నింటినీ మించిపోయింది ముష్టిబొంబాయి రవ్వ కిలో రెండు రూపాయలుదాటితే! అందుకే పెసరట్లకి, ఉప్మాకీ కూడా మొహం వాచిపోయినట్లుంది. అందుకే ఎప్పుడైనా ఇడ్లీలు మాత్రం వేస్తున్నాను వాటికైనా ఎంతవని? రేషన్ బియ్యం తీసుకొచ్చి, పాలిష్ పట్టించి, చెరిగి, ఏరి, జల్లించి, రవ్వపట్టించిచెయ్యాలి''

ఇలా కాసేపు ధరలసంగతి చర్చించారు. కాని, అసలు సంగతి—దీపావళి పిండివంటల సంగతి మాత్రం ఎవరూ ఎత్తలేదు దానికి మళ్లీ ఎవరు చొరవ తీసుకోవాలాఅని చూస్తున్నారు. దానికీ మళ్లీ వరలక్ష్మే తెగించింది.

''.. అందుకే ఈ సారి పండగ పిండివంటలంటూ ఏమీ పెట్టుకోలేదు ఇంతవరకు ''

ఆ మాటలు విని సుశీలకి చాలా సంబరం కలిగింది. కాని, 'ఇంతవరకు' అనే మాట మాత్రం బొత్తిగా రుచించలేదు. హల్వాలో పలుగురాయి వచ్చినట్లు అనిపించింది ఇంతవరకు ఏమీ పెట్టుకోలేదంటే రేపో ఎల్లుండో మొదలు పెడుతుంది కాబోలు. ఆమె చేస్తే తనూ చెయ్యక తప్పదు. 'ఇంతవరకు' అనే మాటతో వరలక్ష్మి మిగిలిన ఇద్దరినీ వప్పెన్నులో బిగించింది. నిజంగా పిండి వంటలు ప్రారంభించుదామనే 'దుర్బుద్ధి'తో ఆమె అలా అనలేదు మిగిలిన ఇద్దరినీ ఉడికించుదామనే ఉద్దేశంకూడా లేదు ఒకవేళ వాళ్లిద్దరూ ధరలు ఎంత మండిపోతున్నా సంప్రదాయంకోసం చెయ్యాలను కొంటున్నారేమో, తను ఇప్పుడే తెగేసినట్లు ఏమీ చెయ్యడంలేదని చెప్పేస్తే వెలితి పడినట్లవుతుందేమోనని, తర్వాత కావాలంటే ఎలాగైనా సర్దుబాటు చేసుకోవడానికి వీలుగా ఆ మాట వదేసింది.

పిండివంటలు చేసే ఉద్దేశం [illegible]

(32 వ పేజీ చూడండి)


గృహిణులకు వరప్రసాదము
అతి త్వరితంగా పూరీలు, చపాతీలు, పత్రిలు తయారుచేయుటకు ఆధునిక సాధనము —
ప్రీతి ప్రెస్ ప్యాక్
కొదువు, వత్తెము అవసరంలేదు.
చిత్తని పూరీలు, చపాతీలు మరియు పత్రిలు క్షణాల్లో తయారుచేయవచ్చు.

ARIES. PR.
ప్రీతి
Manufactured and marketed by
P. KESAVAN & COMPANY
P. B. No.1129 T. D. Road, Ernakulam, Cochin-11



"ఒక స్లీవ్‌లెస్ జాకెట్టూ– ఒక ఫుల్ హేండ్స్ షర్టూ కుట్టమంటే ఆ మతిమరుపు టైలర్ ఏం చేసాడో చూడు!!"

ఏకోశాన వరలక్ష్మికి వుంటే ఆ వుద్దేశాన్ని ఎలాగైనా విరమింప జేయాలనుకుంది సుశీల "ఈ కరువు కాలంలో బతకడమే కష్టంగా వుంటే ఇంకా పిండివంటలేమిటి వర్లక్ష్మి. ఇహ ఆ గత వైభవాన్ని తలుచుకోవడం మానేస్తే మంచిది" అంది

"అవును సుశీలా.. అసలు మొదలుపెట్టకుండానే వుండాలిగానీ, మొదలు పెడితే అంతా తడిపి మోపెడవుతుంది మరీ అంత సుతారంగా కొద్దికొద్దిగా మనం చెయ్యలేము అసలు దీపావళికి పిండి వంటలు పంచిపెట్టుకునే ఆచారం మన తెలుగు వాళ్ళకి లేనేలేదు పక్కవీధిలో అరవ మామీలని చూసి మనం మొదలుపెట్టాం, పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు" అంది వరలక్ష్మి

"అవును వరలక్ష్మి ... మనం లేనిపోని ఎచ్చులకిపోయి మొదలెట్టాం తీరా మొదలెట్టిన తర్వాత తక్కున ఒక్కసారి మానేస్తే వెలితి పడిపోతామేమోనని మనసు పీకుతూ వుంటుంది" అంది రాజ్యలక్ష్మి

అంతలో వరలక్ష్మి భర్త, రాజ్యలక్ష్మిభర్త ఇళ్లకు చేరడంతో సమావేశానికి అంతరాయం ఏర్పడింది. ముగ్గురూ ఎవరి ఇళ్ళకు వాళ్ళు చేరారు. సుశీలకి మాత్రం వరలక్ష్మి, రాజ్యలక్ష్మిల వరస ఎంత మాత్రం నచ్చలేదు 'ఈ సంవత్సరం పిండి వంటల పంపిణీ ప్రసక్తి లేదు' అని వాళ్ళిద్దరూ ఖచ్చితంగా తెగేసినట్లు చెప్పలేదు ఇద్దరూ. ఏదో చేసేటట్లే వున్నారు సమావేశం ఇంకా కొంతసేపు సాగివుంటే వాళ్లిద్దరి చేత ఆ మాట కక్కించి వుండేది తను. అప్పుడు

# మధ్యతరగతి మర్యాదలు

(16వ పేజీ తరువాయి)

తనకి ప్రశాంతంగా నిద్ర పట్టేది ఇప్పుడు వాళ్లిద్దరూ ఏం అఘాయిత్యం చేస్తారో నని భయంగా వుంది. అయితే రాజ్యలక్ష్మి విషయంలో అంతగా భయంలేదు ఆమె ఎప్పుడూ చివరి దాకా ఆగి, మిగిలిన ఇద్దరూ ఏంచేస్తే తనూ అది చేస్తుంది అందుకని వరలక్ష్మిని మాత్రం జాగ్రత్తగా కనిపెట్టి వుండాలి ఆ ఉద్దేశంతోనే ఒక చెవిని పార్టిషన్ ప్లైవుడ్‌కి అంటించి వుంచింది

ఇవాళ వరలక్ష్మి వెంకట్రావుల వంటింటి సంభాషణ విన్న తర్వాత తన అనుమానమే నిజమయిందనుకుంది సుశీల అయితే వరలక్ష్మి రకానికో స్వీటు చొప్పున ఒక్క ప్లేటుకి సరిపోయేవే తెప్పించి ఇద్దరికీ ఎలా పంచి పెడుతుందా అని సందేహం వచ్చింది ఇందులో ఏదో గొప్ప కుట్ర వుందనుకుంది వరలక్ష్మి భర్తకు కూడా చెప్పలేదంటే అది ఎంత పెద్ద కుట్ర అయివుండాలి? దానిని ఎలాగైనా ఛేదించాలని అనుకుంది ఆ రోజు పగలంతా తపస్సుచేసినంత తీవ్రంగా, ఏకాగ్రచిత్తంతో ఆలోచించింది చివరికిఆ రహస్యాన్ని కనిపెట్టేసింది దేవుడు ప్రత్యక్షమైనప్పుడు భక్తునికి కలిగినంత సంతోషం కలిగింది. ఇంత గొప్ప ఉపాయాన్ని కనిపెట్టిన వరలక్ష్మి ప్రతిభకు మనస్సులోనే జోహారు లర్పించింది అంత గొప్ప రహస్యాన్ని పరిశోధించ గలిగినందుకు తన ప్రతిభనుకూడా తను మెచ్చుకుంది

సాయంత్రం భర్త ఆఫీసునుంచి తిరిగి వచ్చి పడక గదిలో విశ్రాంతి తీసుకుంటూ వుండగా స్వీట్లు తీసుకురావాలి డబ్బులిమ్మని అడిగింది సుశీల

"అదేమిటి ఈసారి ఇంట్లో చెయ్యడం లేదా?" అని అడిగాడు అతను.

"లేదండీ ... ఇంట్లో పిండివంటలు మొదలుపెడితే చాలా అయిపోతుంది. ఇది వరకులాగా ఈసారి అంతమందికి పంచిపెట్టాలనుకోవడంలేదు కరువు కాలంలో ధరలు మండిపోతుంటే ఆ సంప్రదాయాలన్నీ పెట్టుకుంటే బతకడం కష్టం. అందుకని వరలక్ష్మికి, రాజ్యలక్ష్మికి మాత్రం ఇద్దామనుకుంటున్నాను" అంది సుశీల.

ఈ మాటలు పక్క వాటాలో వున్న రాజ్యలక్ష్మికి వినిపించాలనే వుద్దేశంతోనే అన్నది సుశీల పడకగదికి, రాజ్యలక్ష్మి వంటింటికీ మధ్యకూడా ప్లైవుడ్ పార్టిషనే వుంది. అందుకని వీళ్ల మాటలు వాళ్ళకి వినిపించాలంటే గట్టిగా మాట్లాడాల్సిన అవసరంలేదు. మామూలుగా మాట్లాడినా వినిపిస్తాయి. సుశీల ఆశించినట్లుగానే ఆమె మాటలు రాజ్యలక్ష్మి చెవిన పడాయి వరలక్ష్మి కనిపెట్టిన, సుశీ పసిగట్టిన ఉపాయం జయప్రదం కావాలంటే ఆ మాటలు రాజ్యలక్ష్మికి వినిపించడం అవసరం అయితే తనకు వినిపించాలనే వుద్దేశంతోనే సుశీ మాట్లాడిందని రాజ్యలక్ష్మికి అనుమానం రాకూడదు. నిజంగానే అటువంటి అనుమానం రాజ్యలక్ష్మికి రాలేదు తన చెవులకు పదును ఎక్కువ కనుక ఆ మాటలు వినిపించాయనుకుంది. 'వరలక్ష్మి స్వీట్లు తెప్పిస్తోందన్నమాట లేకపోతే సుశీల ఎందుకు తెప్పిస్తుంది? వాళ్లిద్దరూ తెప్పిస్తున్నారు కనుక రేపు నేనూ తీసుకురావాలి' అనుకుంది మనస్సులో.

"అయితే ఎంత ఇమ్మంటావు?" అని అడిగాడు సుశీల భర్త

"ఓ రెండు రూపాయలివ్వండి" అంది సుశీల

"అదేమిటి? వాళ్లిద్దరికీ మనకీ తీసుకు రావడానికి రెండు రూపాయలు ఏం చాలుతుంది?"

"స్వీట్ల ధరలు మండిపోతున్నాయి. అంత ఖరీదైనవి మనకి దేనికలెండి ఏదోశాస్త్రానికి ఏ చక్ర పొంగలో చేసి పడేస్తాను. పక్కవాళ్ళిద్దరికీ మాత్రం స్వీట్లు పంచిపెడతాను. రకానికి ఒకటి చొప్పున ఐదు స్వీట్లు, రెండు కారపు సరుకులు తెచ్చి సరిపెడతాను" ఈ మాటలు రాజ్యలక్ష్మికి వినిపించకూడదనే వుద్దేశంతో చాలా నెమ్మదిగా చెప్పింది సుశీల. తను తపస్సుచేసి సాధించిన ఆ రహస్యం రాజ్యలక్ష్మి చెవినపడడంఆమెకు ఇష్టంలేకపోయింది.

నిజంగానే ఆ మాటలు రాజ్యలక్ష్మికి వినిపించలేదు తనకు వినిపించనంత నెమ్మదిగా సుశీల చెప్పిందంటే అందులో ఏదో కుట్ర వుందని అనుమానించింది రాజ్యలక్ష్మి కుంపటి మీదపప్పు మాడిపోతున్నా లక్ష్యపెట్టకుండా, పార్టిషన్‌కి మరింత దగ్గరగా జరిగి వినడానికి ప్రయత్నించింది.

భార్య అంతర్యాన్ని గ్రహించలేకపోయిన భర్త నెమ్మదిగా మాట్లాడాలని తెలియక

"అదేమిటే- ఒక్కొక్క స్వీటు తెచ్చి ఇద్దరికీ ఎలా పంచిపెడతావ్?" అనిగట్టిగానే అడిగే శాడు 'కొంప మునిగింది' అనుకుంది సుశీల.

"ష్. నెమ్మదిగా మాట్లాడండి. నేనేదో సర్దుబాటు చేస్తాను ఆ వివరాలన్నీ మీకు దేనికి?" అని భర్తని మందలించింది.

సుశీల ఒక్కొక్క స్వీటే తెప్పిస్తోందని రాజ్యలక్ష్మి అర్థం చేసుకుంది అయితే దాని అంతరార్థం ఏమిటో తెలియలేదు ఇందులో ఏదో గొప్ప ఐడియా ఉందని ఆ ఐడియాని వరలక్ష్మి దగ్గర్నుంచి సుశీల తస్కరించి వుంటుందని గ్రహించింది రాజ్యలక్ష్మి. ఆర్రాత్రి చాలాసేపు దాన్నిగురించే రిసెర్చి చేసింది. వరలక్ష్మికి వున్నంత ఒరిజినాల్టీ లేకపోయినా సుశీలకున్నపాటి రహస్య గ్రహణశక్తి రాజ్యలక్ష్మికి లేకపోలేదు ఆ రహస్యాన్ని ఆమె కూడా కనిపెట్టేసింది.

ఆమర్నాడు భర్త ఆఫీసుకు వెళ్లినతర్వాత, వంటయిన తర్వాత సుశీల మార్కెట్‌కిబయలు దేరింది ఆమె వెళ్లిన 15 నిమిషాలకి రాజ్యలక్ష్మి బయలు దేరింది. సుశీల కూరలు, స్వీట్లు కొనుక్కొని వస్తూవుండగా మార్కెట్ బయటే రాజ్యలక్ష్మి కవిపించింది.

"కూరలు కొనడం అయిందా?" అని ప్రశ్నించింది రాజ్యలక్ష్మి.

"ఆ ... ఏదో అయిందనిపించా. ధరలు మండిపోతున్నాయి కొనేటట్లుగా వున్నాయా? ఏదో శాస్త్రానికి పావుకిలో చొప్పున తీసుకున్నాను. పండగనాడు కూర లేకుండా తినలేంకదా? వంకాయలు కిలో రూపాయి న్నర" అంటూ ధరలు ఏకరువు పెట్టింది సుశీల.

"నువ్వు బయల్దేరడం చూశాను నీతోనే వద్దామనుకున్నాను కానీ, అప్పటికి నేనింకా తెమల్లేదు నాకోసం నిన్ను నిలబెట్టడం దేనికని వూరుకున్నాను నీకు మళ్లీ ఇంటి దగ్గర పనుందేమో పాపం వెళ్లు" అంది రాజ్యలక్ష్మి.

"మరే రాజ్యలక్ష్మి వెడతాను చాలా పనుంది" అని వెళ్లింది సుశీల.

కొంతసేపు కూరల బేరంచేసి, కావలసినవి కొనుక్కొని, మిఠాయి దుకాణం వున్న సందులోకి వచ్చింది రాజ్యలక్ష్మి. ఎందుకో అనుమానం వచ్చి చూసేసరికి, సందు చివర పళ్ల దుకాణంలో పళ్ల బేరం చేస్తున్నట్లు నటిస్తూ తనని గమనిస్తున్న సుశీల కనిపించింది. తను ఆమెను చూడనట్లే నటిస్తూ మిఠా దుకాణం దగ్గరకువెళ్లి బేరం ఆడింది. తన్ను చూడగానే సుశీల పళ్ల బేరం ముగించి అక్కణ్నించి వెళ్లిపోయింది ఆమె వెళ్లిన తర్వాత స్వీట్లు కొనకుండానే రాజ్యలక్ష్మి బయలుదేరింది.

"పండగకదా అరిటిపళ్లన్నా లేకపోతే బావుండదని కొనబోతే డజను రూపాయిన్నరకి తక్కువ ఇవ్వనన్నాడు రాజ్యలక్ష్మీ" అన్నది సుశీల ఇంటికి వచ్చిన తర్వాత.

తను గూఢచారం చేస్తున్నట్లు రాజ్యలక్ష్మి అనుమానించ కూడదనే ఉద్దేశంతో సుశీల ఆ మాట అంది సుశీల ఏ వుద్దేశ్యంతో అన్నదో రాజ్యలక్ష్మి గ్రహించేసింది.

మర్నాడు దీపావళి పండుగ. ముగ్గురు ఇళ్లాళ్లూ తలంట్లు పోసుకొని, పూజలు చేసుకుని, వంటలు పూర్తి చేసుకున్నారు. వరలక్ష్మి ఒక స్టీలు ప్లేటులో ఐదుస్వీట్లు, రెండు హాట్లు సర్ది, దానిపై ఒక ఆకుపచ్చ సిల్కు రూమాలు కప్పి, సుశీల ఇంటికి వెళ్లింది "ఈ సారి ఇంట్లో ఏమీ చెయ్యలేదు సుశీలా. ఏదో కొంచెం బజారు నుంచి తెప్పించాను. ఇన్ని సంవత్సరాలుగా సంప్ర



కళ్లజోడు లేకుండ మీరు కంటి చూపు పొందగలరు!



మీకు ఇంతకన్న ఎక్కువ ఆనందాన్నిచ్చేవార్త మరొకటి ఉంటుందా!

'కాంటాక్ట్ లెన్స్' లను వాడండి

ఈ 'కాంటాక్ట్ లెన్స్' లు హ్రస్వదృష్టి, దూరదృష్టి మరియు అఫాకిక్ (కాటరాక్టు అవరేషను పిమ్మట), కెరాటోకోనస్, అనిసోమెట్రోపియా, ఆంటిమెట్రోపియా పాలియోపియా మొదలైన దృష్టిదోషములు కలవారికి ఉత్తమమైనవి.

'కాంటాక్ట్ లెన్స్' లను మీ కంటి పాపలకు మీకుమీరే సులభంగా పెట్టుకొనవచ్చును. తీసివేసికొనవచ్చును - కొద్దిదినముల అభ్యాసంతో, మీ కళ్లకు పెట్టుకొన్న ఈచిన్న 'కాంటాక్ట్ లెన్స్' లు ఇతరులకు అగుపించవు కనుక మీ సుందర ముఖంలో ఎట్టిమార్పును వుండదు.

మీ కంటి వైద్యుని సంప్రదించండి

ఇతర వివరములకు: ఆసియా కాంటాక్ట్ లెన్స్ లేబొరేటరీ

ఫోన్స్:

లాబొరేటరీ: 13, కిల్ గ్రిన్ ఎవెన్యూ, హారింగ్‌టన్ రోడ్, మదరాసు-31. 662600 82722 82595

కార్యాలయము: 5-G, చిరత్రిత అయ్యర్ స్ట్రీట్, నుంగంబాకమ్, మదరాసు-34.

మహాగారడి జాల రహస్యం

ఆశ్చర్యం ! అద్భుతం ! ఇందులో మాయం చేయుట మొదలగు జాల విద్యలు, చీట్ల పేక ట్రిక్కులు ఇక సుమారు 500 రహస్యాలు గలవు పోస్టు ఖర్చుతో రూ. 4–50

... : రకరకాల దుస్తులు ... కుట్టు నేర్చుకొనవచ్చు ... పోస్టు ఖర్చుతో రూ. 6–50.

... రహస్యములు ... సిరా దినుసులు, ... వత్తులు, ... హేరాయిలు, అత్తరు, తయారు చేయు రహస్యాలు ఉన్నాయి పోస్టు ఖర్చుతో రూ 5–50

MEENA&CO, P B No 297, Madras-1.

ఆయుర్వేదిక్
స్కిన్-4
తామర,మొలగజ్జి,ఒరుపులు
కోతలు,పగుళ్ళు,కాలినపుండ్లు
కాళ్ళుపాయుట మొ॥వాటిమీద
అమోఘంగాపనిచేయును!
రాంకన్ ఎంటర్‌ప్రైజ్
కలకత్తా
దేవి ట్రేడర్స్
విజయవాడ-1

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
విరేచనములతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL

# మధ్యతరగతి మర్యాదలు

డాయంగా చేస్తున్నాంకదా, కనీసం తెలుగు వాళ్ళం మనలో మనమైనా పంచిపెట్టుకోక పోతే పండగలా వుండదు అనిపించింది. ఏదో ఉత్సాంతలో కాస్త అయినా ఇచ్చిపుచ్చుకోవ డాలు లేకపోతే ఇంక అప్యాయతలు ఏం వుంటాయి చెప్పు'' అంది

''అవును వరలక్ష్మి. ఏదో ఇన్నాళ్ళా ఇరుగు పొరుగున అక్క చెల్లెళ్ళలా వుంటు న్నామా మరి? ఆంధ్రా విడిచి ఇంతదూరం వచ్చినందుకు ఇక్కడ నాకు నువ్వు, నీకు నేను కాకపోతే ఇంకెవరున్నారు చెప్పు? అందుకే ఆలోచిస్తే నాకూ అనిపించింది మనలో మనమైనా ఇచ్చిపుచ్చుకోకపోతే బావుండదని. నిన్ననే వెళ్ళి పట్టుకొచ్చాను స్వీట్లు'' అంది సుశీల.

''వెళ్ళొస్తాను సుశీలా బోలెడు పనుంది. మళ్ళీ సాయంత్రం కలుద్దాం'' అని వెళ్ళింది వరలక్ష్మి. స్వీట్లు ఇచ్చినందుకు థాంక్స్ చెప్పింది సుశీల

వరలక్ష్మి ఇచ్చిన ప్లేటుపైన రుమాలు కూడా తీసి చూడలేదు సుశీల. ఓ పదినిమిషాలు ఆగి, నిన్న తను తెచ్చిన స్వీట్లు ఒక స్టీలు ప్లేటులో సర్ది, పైన వరలక్ష్మి కప్పినమాదిరి ఆకుపచ్చ సిల్కు రుమాలే కప్పి, వరలక్ష్మి ఇంటికి వెళ్ళి ఇచ్చింది. వరలక్ష్మి థాంక్స్ చెప్పింది ''మనలో మనకి థాంక్స్ ఏమిటి వరలక్ష్మి?'' అంది సుశీల

తర్వాత ఐదు నిమిషాలు ఆగి సుశీల వరలక్ష్మి తనకు ఇచ్చిన ప్లేటును వున్నపళంగా అలాగే తీసుకెళ్ళి రాజ్యలక్ష్మికి ఇచ్చింది. మరి కాసేపటికి వరలక్ష్మి తనకు సుశీల ఇచ్చిన ప్లేటును వున్నపళంగా— దానిపై ఆకుపచ్చ సిల్కురుమాలుతోసహా—తీసుకెళ్ళి రాజ్యలక్ష్మికి ఇచ్చింది.

'పొద్దున్నుంచి పిల్లాడితో తెమల్లేదు వరలక్ష్మి. నువ్వూ సుశీల తీసుకొచ్చియిచ్చారు. నేను యివ్వడం పడనేలేదు. గడపదాటేందుకు వీల్లేకుండా పనితోనే సరిపోతోంది'' అంది రాజ్యలక్ష్మి.

వరలక్ష్మి అటు వెళ్ళగానే ఆమె ఇచ్చిన ప్లేటును తీసుకెళ్ళి సుశీలకి ఇచ్చింది రాజ్యలక్ష్మి. ఓ ఐదునిమిషాలు ఆగి సుశీల ఇచ్చిన ప్లేటును వరలక్ష్మికి ఇచ్చింది. సుశీల, వరలక్ష్మి ఆకుపచ్చ సిల్కు రుమాళ్ళు చూసి, 'మనతోపాటుగా రాజ్యలక్ష్మికూడా ఆకుపచ్చ రుమాళ్ళే సంపాదించిందే' అనుకున్నారు మనసులో.

భోజనాలసమయంలో వెంకట్రావు ''ఏదీ ...మీ ఫ్రెండ్స్ పంపిన స్వీట్స్ ఇలా ఎడెయ్యి చూస్తాను'' అన్నాడు

వరలక్ష్మి ప్లేటు తీసుకొచ్చి పైరుమాలు తీసింది. ''ఇదేమిటే ఇవి నేను తెచ్చి ... ఇవి వాళ్ళకివ్వలేదా ఏమిటి?'' అన్నాడు వెంకట్రావు వాటిని చూస్తూ ఆశ్చర్యంతో. కొయ్యబారి పోయింది వరలక్ష్మి తన ప్లేటు సుశీలనుంచి రాజ్యలక్ష్మి మీదుగా తనకి తిరిగి వచ్చింది తలకొట్టేసినట్లనిపించింది అటు తే సుశీల ప్లేటు తనునుంచి రాజ్యలక్ష్మి మీదుగా తిరిగి సుశీలకి చేరివుంటుంది రాజ్యలక్ష్మి ... ప్లేటు సుశీలకీ, సుశీలప్లేటు తనకీ ఇచ్చిందన్న

# పాత పత్రికల ముక్కలతో పాత్రలు

మన ఇండ్లలోని పాతవ్యూస్ పేపర్లు ... వాటిని ... దుకాణాలకి ... తిండి ... మోడల్స్‌ని చేసుకోవచ్చు

మొదట కాగితాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి, మెంతులువేసి నానబెట్టి ... మెంతులు 50 గ్రా వరకు వెయ్యవచ్చు మెంతులను, నానబెట్టిన కాగితంతో వేసి దంచటం వల్ల జిగట పదార్థంగా తయారయి గుజ్జుకి అంటుకునే స్వభావం వస్తుంది. తయారైన మెత్తని జిగటగావున్న గుజ్జుని ''మోడల్''లు తయారు చేయటానికి వాడవచ్చు. (1) ఆ పదార్థాన్ని లోహపు గిన్నెలపై పలుచని గుడ్డ వేసి అర అంగుళం మందముగా పూయాలి. గుడ్డ వెయ్యటంవల్ల గిన్నెకు కరుచుకోదు. పొడిగాలిలో ఒకపూట ఉంచితే, మనకు కావలసిన మోడల్‌ని సులభంగా వేరుచేసుకోవచ్చు. ఇవి వేడి చేయటానికితప్ప అన్ని విధాలా పాత్రల మాదిరిగా పనికివస్తాయి. మోడల్స్‌కి వాటర్ కలర్స్‌కూడా వేసుకోవచ్చు వాడియాలు, పప్పులు లాంటివి పోసుకోవచ్చును

(2) ఆ పదార్థాన్ని తడికెలు, చాటలు, బుట్టలు మొదలగు వెదురు వస్తువులపై పలుచని పూతగా రాస్తే చాలాకాలం మన్నికగా ఉంటాయి. చాలా అందంగా అగుపించే పై వస్తువుల్ని శ్రమ, ఖర్చులేకుండా చేసుకోవచ్చు. ఒకసారి చేసి చూడండి మీకే తెలుస్తుంది

వాణి (నంద్యాల)

మాట. అయితే రాజ్యలక్ష్మి అసలు స్వీట్లు కొననేలేదన్నమాట. "అయ్యబాబోయ్! దీని తెలివి తేటలు మండిపోనూ" అనుకొంది.

సరిగ్గా అదే సమయంలో పక్కవాటాలో సుశీల కూడా తన ప్లేటు చూసుకుని రాజ్యలక్ష్మిని గురించి "దీని తెలివితేటలు మండిపోనూ" అనుకుంది. తనూ, వరలక్ష్మి ఒక్కొక్క ప్లేటు కొని ఇద్దరికి, పంచిపెడితే రాజ్యలక్ష్మి అసలు ఒక్క ప్లేటు కూడా కొనకుండా ఇద్దరికీ పంచి పెట్టింది.

వరలక్ష్మి ఆశ్చర్యం నుంచి గబుక్కున తెప్పరిల్లుకుని, "వాళ్లకూడా మనం కొన్న చోటనే మనంకొన్న స్వీట్లే కొన్నట్లున్నారు లెండి అనుకోకుండా అందరివీ ఒకటే అయ్యాయి" అని భర్తకు సర్ది చెప్పింది. స్వీట్లు భర్తకు వడ్డించి, ప్లేటు అవతలకి తీసుకెళ్లి అది నిజంగా తనదవునో కాదో అని చూసింది దానిమీద తను చెక్కించిన పేరు కూడా కనిపించడంతో నమ్మక తప్పలేదు.

పొరుగువాళ్లు ఎవరైనా స్వీట్లు, పిండి వంటలు తెచ్చియిస్తే సాయంత్రం లోపుగా ప్లేటు కడిగేసి, రుమాలుతోసహా వాపసు ఇచ్చేయటం అలవాటు. ఇప్పుడు ఈ ప్లేటు, రుమాలు తనవే అయినా వుంచుకోవడానికి వీల్లేదు. అలా వుంచుకుంటే ఇసక తక్కెడ, పేడ తక్కెడలాగా ముగ్గురికీ ఒకరి బండారం ఒకరికి బైట పడిపోతుంది! అందుకని వరలక్ష్మి ప్లేటు కడిగి, తుడిచి, దాన్ని, రుమాలును రాజ్యలక్ష్మికి తిరిగి ఇచ్చేసింది. సుశీల కూడా ప్లేటు, రుమాలు రాజ్యలక్ష్మికి తిరిగి ఇచ్చింది తర్వాత రాజ్యలక్ష్మి సుశీల ప్లేటును వరలక్ష్మికి, వరలక్ష్మి ప్లేటును సుశీలకు ఇచ్చేసింది. ఆతర్వాత వరలక్ష్మి సుశీల ప్లేటును సుశీలకి ఇచ్చేసింది. సుశీల వరలక్ష్మి ప్లేటును వరలక్ష్మికి ఇచ్చేసింది.

మధ్యాహ్నం కాఫీలవేళకి మూడేసి చేతులు మారి ఎవరి ప్లేట్లు వాళ్లకి చేరాయి సుశీల, వరలక్ష్మి తాము తెచ్చిన ఒక్కొక్కరకం స్వీట్లు, హాట్లు అన్నీ భర్తలకే పెట్టారు. వీళ్లు తినలేదని భర్తలకేం తెలుసు? తాము తినలేదంటే బండారం బైట పడుతుందని తిన్నామని చెప్పారు సుశీల, వరలక్ష్మి.

సాయంత్రం వరండాలో సమావేశమయ్యారు ముగ్గురు ఇల్లాళ్లూ. అసలు మిగతా ఇద్దరితో మాట్లాడడానికి మొహం చెల్లలేదు వరలక్ష్మికి. కాని, రాజ్యలక్ష్మి వచ్చి

—కొన్ని పరిచయాలు—

# చిత్ర సీమకు అలంకారాలు

—శ్రీనివాస్—

## సంగీత దర్శకుని పరిచయం

## రాఘవులు

ఒక చిత్ర విజయానికి సంగీతం $33\frac{1}{2}$ శాతం బాధ్యత వహిస్తున్నదన్న నిజాన్ని ఎవ్వరూ కాదనలేరు ఈ నిజాన్ని నిర్మాతలు గ్రహించడం



వల్లనే మంచి పాటలను జొప్పించడానికి ప్రయత్నిస్తున్నారు. అలాగే సంగీత దర్శకులు కూడా ఒకర్నిమించి మరొకరు మంచి సైన సంగీతాన్ని సమకూర్చడానికి కృషి సలుపుతున్నారు. "కృషితో నాస్తి దుర్భిక్షమ్". అది రాఘవులు పట్ల నిజమైంది.

సురేష్ అధినేత రామానాయుడు రాఘవులకు "ద్రోహి" చిత్రానికి సంగీతశాఖను అప్పగించారు. ఆ చిత్రంలో రెండు మంచిపాటలను వినిపించారు. చిత్రం దెబ్బతినడంతో ఎవరికీ గుర్తింపురాలేదు. ఇకపై తనకు సంగీత సారథ్యం వహించే అవకాశం వస్తుందా, రాదా అన్న సందేహం రాఘవులుకు ఏర్పడింది ఆయన కేర్పడిన సందేహాన్ని మళ్ళీ రామానాయుడే నివృత్తిచేసి "జీవన తరంగాలు"కు రాఘవులచేత సంగీతం చేయించారు ఆ చిత్రం పెద్ద హిట్ అయింది "ఈ జీవనతరంగాలలో, ఆ దేవుని చదరంగంలో" పాట బహుళ ప్రజాదరణ పొందింది. రాఘవులు ప్రతిభవున్న మనిషి అన్న ప్రశంసలు ప్రారంభమయ్యాయి ఇప్పుడు ఫణి మాధవీకంబైన్స్ వారి "దొరబాబు" ఈస్ట్‌మన్ కలర్ చిత్రానికి మూడు మాణిక్యాల్లాంటి పాటలను తయారు చేశారు రాఘవులు ఆయన సంగీత శాఖలో ఏలా ప్రవేశించాడో పాఠకులకు తెలియపరుస్తున్నాను.

"చిన్న తనంలో వై. భద్రాచార్యులగారివద్ద కర్ణాటక సంగీతాన్ని అభ్యసించాను. హార్మోనియం మీద మోజు ఏర్పడి గురువు లేకుండా ప్రాక్టీసు చేశాను విద్యాభ్యాసం పూర్తయిన తరువాత మదరాసు చేరాను. కీ.శే ఘంటసాలగారివద్ద పదునెనిమిది సంవత్సరాలు శుశ్రూష చేశాను. అప్పుడప్పుడు పాడుతూ వుండేవాడ్ని" అన్నారు. రాఘవులు.

"జీవితమంతా ముగ్గురికి ఋణపడియుంటాను", అన్నారాయన 'ఎవ్వరా ముగ్గురు?' అన్న ప్రశ్నకు ఆయన చెప్పిన పేర్లు డి. రామానాయుడు. సుబ్బారావు, రాజేంద్రప్రసాద్‌గార్లు.

"నట సామ్రాట్', నాగేశ్వరరావు నటిస్తున్న ఫణిమాధవీ కంబైన్స్‌వారి "దొరబాబు" చిత్రానికి నన్ను సంగీత దర్శకుడిగా పెట్టుకొంటారని కలలో కూడా అనుకోలేదు"

'అనుకోని పని జరిగింది కదా? మీరు ఏ విధంగా వ్యవహరిస్తారు?'

'అన్ని పాటలు పాపులర్ అయ్యే విధంగా కృషి చేస్తాను. నా కృషిని ప్రజలుమెచ్చి, ఆదరించి, ఆశీర్వదించగలరని ఆశిస్తున్నాను.'

'ఇప్పుడు ఎన్ని చిత్రాలను ఒప్పుకొన్నారు?'

'అయిదుగురు అడిగారు ఇద్దరికి చేస్తున్నాను. (ఫణి మాధవీ కంబైన్స్ రాజేంద్రామూవీస్) అన్నారు ●

---

పరామర్శించడంతో బైటకిరాక తప్పలేదు

"మీఇద్దరి స్వీట్లూ చాలాబావున్నాయర్రా ఎక్కడ తెచ్చారోగానీ?" అంది రాజ్యలక్ష్మి

వరలక్ష్మికి తల కొట్టేసి నట్లయింది సుశీలకి మాత్రం అలా అనిపించలేదు "నువ్వు ఇచ్చినవి మాత్రం? ముఖ్యంగా బాదుషా ఎంత బావుందో చెప్పలేను కదు వరలక్ష్మీ?" అంది. వరలక్ష్మి "అవునవును చాలా బావుంది అదేమిటో? అసలు స్వీట్లన్నీ బావున్నాయి ఈ ఏడాది స్వీట్లు స్పెషలనుకో" అంది.

"మొత్తం మీద పండగ చాలా సరదాగా గడిచిందర్రా" అని రాజ్యలక్ష్మి అంటే, మిగిలిన ఇద్దరూ ఆమెతో ఏకీభవించక తప్పలేదు.

'మరీ పెద్ద ఎచ్చులకిపోకుండా ప్రతిఏడాదీ ఇలాగే ఏదో సింపుల్‌గా మనలో మనం పంచిపెట్టుకుంటే బావుండేట్టు వుందర్రా" అని రాజ్యలక్ష్మి అంటే "అవునుమరే" అని తలవూపారు సుశీల, వరలక్ష్మి